The FirstTel g B w kly in Andhra Desa The only TeluguNewspaper
for H E H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

103718

ప్రతి సోమ గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౮-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn) THURSDAY 30-11-33

ఒక సాంవత్సరము తరువాత
ప్రాతపత్రిక కోరినచో
వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥మార్గశిర శు॥౧౪గురువారము౨౬-౨-౧౩౪౩ఫ { సంచిక ౫౭



లార్డు విలింగ్డన్ వైస్రాయిగారు.



హి. ఘ. వ నిజాము ప్రభువుగారు

రాజప్రతినిధి యాగమనము.

ఆహ్వాన సంరంభములు

1 రాజప్రతినిధి

ఆంగ్ల చక్రవర్తికి ప్రతినిధిగ హిందూదేశమును పాలించుట కేర్పడిన యధికారియే రాజప్రతినిధి. ఆంగ్లేయుల రాజ్యాంగవిధాన మతివిచిత్రమైనది పేరు చక్రవర్తిది, కాని రాజ్యముచేయువారు ప్రజాప్రతినిధులు, అనగా ప్రజలే రాజప్రతినిధి ఆంగ్లేయప్రజల ప్రతినిధియని దీనివలన తేలినది ఇతని ఎంచి చాల బాధ్యతతో కూడుకొనినది ఈయుద్యోగము పై మేధావంతులును అనుభవజ్ఞులగువారు మాత్రమే నియమింపబడుదురు. ప్రస్తుతపు రాజప్రతినిధి (లేక వైస్రాయి) పేరు లార్డు విల్లింగ్డను ఈయన వేతనము సంవత్సరమునకు ౨౪ లక్షల రూప్యములు, ప్రపంచమునందలి యేయితర యుద్యోగికిని ఇంత వేతనము ముట్టదని చెప్పవచ్చును ఈయనకుగల యధికారము లతివిస్తారములు - హిందూదేశ మంతకును ఇతడు మకుటములేని చక్రవర్తి ఇతనిపైని వేరెవను కాదనువారుండరు హిందూదేశము నం దెవరికిని ఈయన బాధ్యుడుకాడు ఆంగ్ల ప్రభుత్వమునకు మాత్రమే ఈయన బాధ్యుడు

2 రాజప్రతినిధి స్వదేశసంస్థానములు

స్వదేశ సంస్థానములు, బ్రిటిషిండియా రాజధానులవలె ప్రత్యేకముగా రాజప్రతినిధి పాలనలో లేకపోయినను, వీని యందును అతడు ఒకవిధముగ సర్వాధికారియే అతనికి చక్రవర్తి ప్రతినిధిగ మర్యాదలు జరుపబడును. అతడు సందర్శించిన పట్టణములలో, రాకపోకల సమయములందు ౩౧ ఫిరంగులు ప్రేల్చబడును. స్వదేశసంస్థాన ప్రభువుల వారసత్వపు తగాదాల నతడే తీర్చును పాలనా విధానమునందేదైన లోపములు కనబడినచో నతడు మార్పులను సూచించుటమాత్రమే కాక వాని నమలులో పెట్టించును. ఏసంస్థానమునందైనను అక్రమములు జరిగినచో సంస్థానాధిపునిపై తగు చర్య తీసుకొనుట, సంస్థానాధీశులను వారి పదవులనుండి తొలగించు నధికారమునుగూడ యితని చేతులయందే యుంచబడినది. ఇవియన్నియు నతడు చక్రవర్తి పేరనే చక్రవర్తి యాజ్ఞను బొందియే, చేయును. కాని ఇతడే విషయమును ప్రతిపాదించినను, ఏమిచేయ దలపెట్టినను ఆంగ్లప్రభుత్వమున ప్రతిఘటించువారుండరు

ఇట్టి యధికారములుగల యధికారియెడల స్వదేశరాజులకు భయగౌరవ వినయము లుండుటలో వింతలేదు రాజులకు, ముఖ్యముగ హిందూదేశమునందలి రాజులకు, పదవిము ఘనత్వము, అధికారము పెండు వీరిలో కొందరు మంచివారున్నను, విషయలంపటులును, అధికారదుర్వ్యాపారులును గూడ కొందరుందురు వారికి రాజప్రతినిధియెడ ఇతరులకన్న నెక్కువ భయగౌరవము లుండుట సహజము, చిన్నచిన్న సంస్థానములలో రాజప్రతినిధి యాగమునకై లక్షలు వెచ్చింపబడుననియు, విశేష ప్రయత్నములవలన యాతని మెప్పొందయుక్త ప్రయత్నించుచుందురనియు మనకు తెలిసినదే రాజప్రతినిధి తనయుద్యోగకాల పరిమితియగు నైదు వత్సరములయందు, ముఖ్యస్థానముల నన్నిటి నొక్కమారైనను సందర్శించును. ఈ సందర్శన సందర్భమున అతని యుద్యోగాధికార గౌరవములకు దగినట్లుగ సన్మానములు చేయబడును. కొన్నికొన్ని సంస్థానములలో నిట్టి సమయములందు దర్బారు సంతర్పణాదులును కూడ వెచ్చింపబడినదని వినుచున్నాము

మన ప్రభువులగు నిజాముగారు స్వదేశ సంస్థానాధీశులందరియందును రాజ్యవిస్తీర్ణమునందును, విద్యాసంపత్తులయందును, తలమానికము వంటివారు చక్రవర్తిచేతను, వైస్రాయిలచేతను ఎక్కువ గౌరవి పబడి సరిసమానముగ మన్నించబడువారు ఇట్టివీరు సంస్థానమునకు వైస్రాయి త్వరలో (29-11-33 బుధవారము) నాడు రానుండుటచే అతనికి తగిన సన్మానము నాహ్వానము జరిగించుటకు ప్రభుత్వమువారాజ్ఞ ఇచ్చియున్నారు సంస్థాన గౌరవమునకు తగినట్లుగ గొప్ప పద్ధతిని సన్మాన ప్రయత్నములు జరుగుచున్నవి.

౩ ఆహ్వాన ప్రయత్నములు

రాజప్రతినిధి యాగమని సందర్భమున భాగ్యనగర (హైదరాబాదు) పట్టణమునందు రెండు దినములు కార్యాలయము లన్నిటికి ప్రభుత్వమువారు సెలవు దయచేసినారు, మూడవనాడు శుక్రవార మగుటచే నదియును శెలవుదినమే. రాందు రీటిబలు కాప్పరెన్సుకు వెళ్ళియుండిన సంస్థానమంత్రులు ముగ్గురును ఈసందర్భమున పట్టణమునందుండుటకై తిరిగి వచ్చినారు రాజవీధులన్నియు శుభ్రపరుపబడినవి. రాజవీధుల గృహములన్నియును సున్నము, రంగులు, వేయింపబడి కలకలలాడుచున్నవి వీధులయందు, ఫలకునుమానుంచి సికింద్రాబాదువరకు, రంగురంగుల జండాలు కట్టబడినవి రాజప్రతినిధి ఏయేమార్గము మీదుగ పట్టణమును చూచునని నిర్ణయింపబడినదో ఆయామార్గములపై యెక్కువ శ్రద్ధ వహింపబడినది. ఏయేమున్సిపల్ యావరణమునం దెవరెవరుండవలసినది, బుధవారమునాడు రాజప్రతినిధి ఆమీదుగ పోవుసమయమున సంచరించవలసినది వివరముగ నిర్ణయింపబడినది. పోలీసులు, మిలిటరీవారు పహరాపుడి పడుచున్నారు. శనివారమునాడు, ముందుగ, నొకసారి పోలీసులు తమతమ నియమిత విధాయక విషయములనుగురించి రిహార్సలు చేసినారు.

రాజప్రతినిధి భార్యాసహితుడై యిచ్చటికి వచ్చును. ఈయన భార్య తెలివిగలదనియు పతికన్ని విషయములందును సహాయము నొసంగు శక్తి కలదనియు ప్రఖ్యాతిగ నున్నది వీరిరువురు చక్రవర్తికి ప్రతినిధులుగ మాత్రమే కాక యావదాంగ్లేయ సామ్రాజ్య ప్రతినిధులుగ నిచ్చటకు వచ్చుచున్నారు. వీరి యాగమన సమయమున వీరికి తగు సౌకర్యములను సమకూర్చుటయేగాక వీరి శరీరరక్షణముగూడ నిజాము ప్రభుత్వమువారి విధియైయున్నది వీరికెట్టిహాని కలుగకుండుటకు తగుకట్టుదిట్టములు చేయబడినవి ఇతర ప్రాంతములనుండి పిలుపింపబడినవారును, ఇచ్చటివారును, వందలకొలదిగ రహస్యపరిశోధకులు హైదరాబాదు నిపుడు మెలగుచున్నారట రాజప్రతినిధియొక్క మోటరుపోవు ప్రతిబాట ప్రక్క యిండ్లయందును, అక్షోభ్యస్థానిని ఆయనభార్యగాని సందర్శింపబోవు ప్రతిస్థలమునందును ఎట్టి అనుమానస్థులును నుండగూడదని ఆజ్ఞయీయబడినది. ఆయన వెడలివచ్చును బాటప్రక్కన ప్రజలగౌరవ సూచకముగ "హిప్ హిప్ హుర్రా" యని చప్పట్లు చరువవలయుననియు, ఇతరవిషయములగు ధ్వనులు చేయగూడదనియు మొదలయియబడినది మలకుపేట, నాంపల్లి క్రొత్తగృహములను వైస్రాయిగారు పర్యటింతురు కాబట్టి అక్కడి వారల జవాబుతీసుకొనబడినదట చివరకు జట్కాలు, బండ్లుతోలువారల పైనగూడ నిగ్రాని యుంచబడినదట

సంస్థానపు ఘరానాకు దగినట్లు ఏవం విధములగు నేర్పాటులన్నియు జరుగుచున్నవి మన రాజుగారి భవనమునందు వైస్రాయిగారి కొక గొప్పవిందు జరుగును, దానివైభవము వర్ణనాతీతము దానికి సంస్థానపు ఘనోద్యోగులును, రెసిడెన్సీ యధికారులును గొప్పవారును కొలదిమంది మాత్రమే యాహ్వానింప బడుదురు, విందున కాహ్వానింపబడిన ప్రతిపెద్దమనుష్యుని భోజనమునకుగాను ౨౦౦ లేక ౩౦ రూప్యములు వ్యయమగునట మొత్తముమీద రాజప్రతినిధి యాగమన సందర్భమున ఏనులక్షల రూపాయలు వ్యయపరచుటకు మంజూరి యియ్యబడినదనివినుచున్నాము

హైదరాబాదు పట్టణముననేగాక, మార్గమధ్యమందలి రైలుస్టేషనులలోను, అదేమార్గము పొడుగునను తగు నేర్పాటులు చేయబడును. ఇర్విన్ ప్రభు లిచ్చటికి వచ్చినపుడు రైలుమార్గమున బెజవాడవరకును ప్రతి టెలిగ్రాఫు స్థంభము వద్ద నొక మనుజుని నిలుచునట్లేర్పాటు చేయబడెనని వింటిమి.

రాజప్రతినిధి యొకమహోద్యోగి మనసంస్థానము చాలాగొప్పది అట్టిచో నాతనికి తగుసన్మానము జరుగుట సహజము. "ఊరకె రారు మహాత్ములు" ఈ యాగమన ఫలితముగ మన నిజాముగారికిని ఆంగ్లప్రభుత్వమునకును గల బాంధవ్యమింకను వృద్ధియగును.

ఒకవిషయము రాజప్రతినిధి సతి (లేడివిల్లింగుడను) జనానా కాలేజిని దర్శించుననియు, తత్ప్రయత్న సందర్భమున నా కాలేజికి గొన్నిదినములు సెలవీయబడినదనియు తెలియ వచ్చుచున్నది.

Printed and

బీ. హనుమంతరావుగారి క్రొత్త ఎత్తు; ఆజ్ఞ జిల్లా

యాదగిరిపై సర్కారి నిగ్రాని

(మా విలేఖరి)

... — ప్రతియేడు హైదరాబాదులోనున్న కొందరు పెద్దలు, యాదగిరిగుట్టకు వెళ్లి యాత్రికులు వెళ్లవచ్చుటకై ముందుగ బహుభాగము తగ్గించి సౌకర్యములు కల్పించిన సంగతి పత్రికాపాఠకులకు తెలిసియేయున్నది. భోగములకు ఉత్సవములకు ఇతర పూజాకార్యములకు పాలించుబడుచున్నపుడు పవిత్రమైన ఈ దేవాలయ ... ఏర్పాటు చేయబడినది. దీనికిని యి తదపేర్పాటులకును వీరకొయుల హనుమంతరావుగారు అంగీకరించియుండిరి. పూర్వము పనిచేసిన అనంతాచారిగారిని తిరిగి ... పీఠముగా పేర్పరచిరి. ఇంతేకాక వారము దినముల తరువాత హైదరాబాదుకువచ్చి దేవాలయ కార్యములను నిర్ణయించుట కమిటీ యేర్పాటు, కట్టుబిట్టములు చేయగలమని వాగ్దానము చేసిరి.

ఆదాయవివరము

క్రొత్తయేర్పాటు 3 తారీఖునుండి ఆరంభమైనది. దేవునికి సమర్పించవలసిన పన్నులు తగ్గినవని యాత్రికులు సంతోషించిరి. హైదరాబాదు ౧౩ తేది ఉదయము వరకు పదిదినములున్నరలో వచ్చిన మొత్తము ఆదాయము ఈ ప్రకారముగా నుండినది —

పూజలు, భోగాలు పుట్టువెంట్రుకలు గండాదీపాలు వగైరా బా॥	౫౬౭-౫-౦
యాత్రికులు దేవుని కానుకచేసిన ద్రవ్యము రొఖ్ఖము మొత్తము	౨౭౩-౧౫-౦
వెండి కానుకల బా॥	౨౫-౦-౦
బంగారము ,,	౧౫-౦-౦
మొత్తము రూ	౮౮౧-౦-౦

కోడెలు

పై పదిదినములలో దేవునికి అర్పింపబడిన కోడెలు ఆరు. అందులో 3 కోడెలు బా॥ భక్తులు నగదు చెల్లించిరి. తక్కినవి ప్రత్యక్షముగా యిచ్చిరి. కోడెలనిచ్చు ఆచారము విరివిగానున్నది.

పై వివరములబట్టి చూచినచో ౧౦ దినములలో సుమారు వేయి రూపాయల దాకా స్వామివారికి వచ్చినది. ఇవి ఉత్సవదినములుకూడ కావు. ఉత్సవము మార్గశిర శు ౧౧ ప్రాంతము నుండి ఆరంభమగును. కనుక పైఆదాయమునుబట్టి చూచినచో సెలవు దాదాపు కూడు పేల ఆదాయము రావచ్చును. అనగా సంవత్సరమునకు ౩౬ వేలు ఉత్సవ పండుగలలో ఎక్కువద్రవ్యము రాగలదు. కనుక వారి కానాయకు ౪౦ వేలవరకు రావచ్చును. ఈవిధముగా ఎన్ని సంవత్సరములనుంచి ఎంతద్రవ్యము వచ్చినదో అది ఎట్లు వ్యయమైనదో తెలియుమార్గములేదు. ఇట్టి గొప్పదేవాలయముల ఆదాయవ్యయముల లెక్కలు ఆడిటుచేయించి ప్రకటించుట అవసరమైయుండెను. ఎందుకీదృష్టి కలుగలేదో?

క్రొత్త ఎత్తు

... వారము దినములకు హైదరాబాదుకు వచ్చుటకు బదులు ... వీరకొయుల హనుమంతరావుగారు నల్లగొండలోనే అవ్వల్ తాలూకదారుగారికి దరఖాస్తు యిచ్చుకొనిరట. శ్రీయుత వామనరావుకు, మా హనుమంతరావు ... ప్రతాపరెడ్డిగారు మొదలగువారు ఆర్యసమాజికులని యీ ఆర్యసమాజ పద్ధతి ప్రకారము దేవాలయ కార్యములు ... కనుక వారందరు అట్టి వారు ... సర్కారు వారి నిగ్రాని కాకుండ ... దరఖాస్తులో నున్నదట. ఇట్లు వ్రాసినను, ఇదివరకు వీరకొయులవారిని గురించి వచ్చిన ఫిర్యాదులు బాగుగా తెలిసిన అవ్వలు తాలూకదారుగారు దరఖాస్తులోని మాటలను విశ్వసించక తహసీల్దారుగారి పేర క్రిందివిధముగా ఆజ్ఞ యిచ్చినారట.

జిల్లా ఆజ్ఞ

ఉత్సవము సమీపించుచున్నది కనుక మీరు (తహసీల్దారుగారు) దేవాలయముకడ్డ మొకాముచేసి బాగా నిగ్రాని చేయవలయును. ఆదాయవ్యయములను పరిశీలించవలయును. ... తారీఖులలో ఆక్కడికి వచ్చెదను. మీ ... ఆక్కడికి తీసికొనిపోవలెను ... ఆదాయవ్యయముల ... పరిశీలించుటకొరకు.

సర్కారి నిగ్రాని

పై ఆజ్ఞానుసారము తహసీల్దారుగారు ఏర్పాటులు చేయుచున్నారట. అనంతాచారి మహాశయుడు తొలగించి సర్కారు నిగ్రాని యేర్పాటు చాల మంచిపని. న్యాయబుద్ధిగల తాలూకదారుగారు శీఘ్రముగా సమయమునకు తగిన ఏర్పాటుచేసిరి. తహసీల్దారుగారు చాల ఉత్సాహముతో చేస్తున్నారు. ... తీసికొని పోవలసినదని చాల మంది జనము ఉత్సవము బాగుగా జరుగునని దేవాలయ ద్రవ్యము దుర్వ్యయము కాకుండ కాపాడబడునని నమ్ముచున్నారు.

కమిటీ ఏర్పాటు

సర్కారువారు త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసెదరట. ఇదివరకు ఈరాష్ట్రములో ఉన్న గొప్పగొప్ప దేవాలయముల విషయములో అట్లే జరిగినది. రాజా సర్ బన్సీలాల్ మోతీలాలు బహదరుగారికి ఈ దేవాలయము విషయమున భక్తికలదు. వారు ఇదివరకు సుమారు ౩౦ వేల రూపాయలు వ్యయముచేసి దేవాలయమును వృద్ధిపరచినారు. వారు కోటీశ్వరులు విఖ్యాతులు, వైష్ణవభక్తి కలవారు. వారిని కమిటీకి అధ్యక్షులుగా చేసి తగినవారిని కొందరిని దేవాలయములందును విగ్రహారాధనమునందును భక్తివిశ్వాసములు కలవారిని మెంబర్లుగా చేసి సర్కారు నిగ్రాని ఉంచినచో ఉత్తమముగానుండును. ఇదివరకు మిక్కిలి కష్టపడినవారికే (వీరందరు నిజమైనవైనను సరే అబద్ధమైనవైనను సరే) మరియు యాజమాన్యమిచ్చుట న్యాయము కాదు. ఈ దేవాలయము ఆంధ్ర ప్రాంతములలో ముఖ్యమైనది. మంచివారు ద్రవ్య విషయములో నమ్మదగినవారు సద్వర్తనము కలవారు కార్యనిర్వాహకులుగానుండి కమిటీకి జవాబుదారులుగా నుండుటయు మంచిది. ఘనత నిజాం ప్రభుత్వమువారికి క్షేమకరమగును. ఈ యంశము అధికారులు దృష్టియుంచెదరు గాక!

హైద్రాబాదు స్వాతంత్ర్య దినోత్సవము

భారత యువజన సంఘపక్షమున జరుగుట

(ఒక విలేఖ)

కారేపల్లి ౮ ౧౨ ౩-౪౩ వ —

ఇల్లందు ౮ ౧౨-౪౩ శనివారము నాడు హైద్రాబాదు స్వాతంత్ర్యదినోత్సవము శ్రీకృష్ణగోపవుల యాజమాన్యమున జయప్రదముగ జరుపబడెను ఇల్లందు శ్రీకృష్ణగోపకులు మ మిడిల్ స్కూల్ బిల్డి ఫ్రాపు కారేపల్లియొక్క శ్రీరామగోపవులును పాపాకుస్కూల్ అజంజాహి ట్రూపుల మ డోర్నకల్ మిషన్ ట్రూపును మొత్తము ఈ ప్రాంతమందలి ఏడు ట్రూపులు యుత్సవమున్న పాల్గొనెను ఉదయ ఏడు న్నరగంటలకు కార్యక్రమమారంభింప డీక్రమముగ గ్రాండ్ ర్యాలీయును పటాకవందనమును ఎమ్మట పురవీధులలో ప్రభువుగారి పటమును మారేగింపుటయును పదిన్నర గంటలవరకు ముగింపబడెను మధ్యాహ్నము రెండున్నరనుంచి రోవరులు బాయ్స్కౌట్లును వారివారి స్కౌటు పెస్టులలో బరీక్షింపబడిరి పిమ్మట మొత్తము స్కౌట్లయొక్కయు స్కౌటరయొక్కయు ఛాయాచిత్రము దీయబడెను తిరుపతి డాక్టరు లిటిల్ దొరగారి యధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను సుమారు నూరుగురికంటె నెక్కువ సంఖ్యాకులగు స్కౌట్లతోను రెండువందలమంది జనులతోను సభ అలంకరింపబడెను అధ్యక్షుని ప్రారంభోపన్యాసమువకు ఎమ్మట మిడిల్ స్కూల్ స్కౌటు మాష్టరులగు శ్రీయుత రామ్‌నాథ్ గారు తెర్దాయంగును శ్రీయుత ఎ. ఎస్. రామచంద్రరావుగారాం ధ్రమునను స్వాతంత్ర్యదినోత్సవమును గురించియు స్కౌటు ఉద్యమ ప్రాశస్త్యమునుగురించియు విపులముగ నుపన్యసించి, ఉద్యమమునచేరి ఉత్తమ పౌరులుగ తర్ఫీదులగుటకు పట్టణజనులను ప్రబోధించిరి ఎమ్మట కృష్ణగోపవులలోని కరగు ఎ. రామేశ్వర్ గారు హిందీలో స్కౌట్లప్రధమ నిబంధనను గురించి విపులముగ నుపన్యసించిరి డాక్టర్ లిటిల్ గారు తమ యుతోపన్యాసమున ఆంగ్లదేశమున తమకు కలిగిన యనుభవములను గురించి ముచ్చటించుచు అమితప్రాధాన్యతను పడసినది ఈ ఉద్యమము వ్యాప్తి గాంచివిధమే యుద్యమప్రాశస్త్యము తెల్లడించుచున్నదని మధురముగ సభికులనందరి నుత్సాహపూరితులుగ జేసిరి మిడిల్ స్కూల్ స్కౌట్ల ప్రార్థనాగానము తోను ఉపహారవినియోగముతోను సభాకార్యక్రమము ముగింపబడెను రాత్రి తొమ్మిదినుంచి పండెండు గంటలవరకును జరిగిన క్యాంపుఫైరులో వివిధ ట్రూపులవారిచే యు, ఆహ్లాద జనకములును పరిహాస్యకములును నగు అభినయగాన పాఠకాదులలో ఇయనదీ విషయములు ప్రశస్తముగ ప్రదర్శింపబడెను ఇందు ఉత్తమ హాస్య ప్రదర్శనమునకై శ్రీరామ గోపవులగు శ్రీయుత నరసింహారామచంద్రయ్యగారి కొరకు రజతపతకము బహూకరింపబడెను. ఎమ్మట పదేళ్ళలంద సెలంప్రాంతీయవారికి బహుమతులీయబడెను శ్రీరామగోపవులగు హెచ్ రామచంద్ర రావుగారికి ప్రసిద్ధమగు ఛాయాచిత్రకు గాను శ్రీ గుడి వెంకటేశ్వర్లుగారికి పిక్చర్ లింగుకుగాను రజతపతకములు బహూకరించేయబడెను స్కౌటు పరీక్షలందును క్యాంపు పందెములందును గెలుపొందిన మిగిలిన స్కౌట్లకు జాదివారి గ్రేడుల ననుసరించి స్కౌటుబెల్టులు విజిల్లు నోటుపుస్తకములు, పెన్సిళ్లు బహుమతి చేయబడెను ఉత్సవపు వ్యయమునంతయు తామే భరించి సమస్తమగు ఏర్పాట్లను ప్రశస్తముగ నిర్వహించిన శ్రీకృష్ణగోపవులు సెంతయును శ్లాఘనీయులై యున్నారు ఈ ప్రాంతమందలి సమస్త ప్రజాహిత ఉద్యమముల సభిమానించుచు కార్యకర్తలకును సాధారణ జన సమూహమునకెంతయు నండగనున్న డాక్టర లిటిల్ దొరగారును వారిసహధర్మచారిణియును స్కౌట్లయొక్కయు స్కౌటర్లయొక్క మనఃపూర్వక కృతజ్ఞతాభివందనములకు పాత్రులైయున్నారు. క్యాంపు వ్యవహారమంతయు సక్రమముగా మిగులసమర్థతతో నడిపించిన క్యాంపుచీఫ్ లును శ్రీ రామగోపవుల స్కౌటు మాష్టరులును అగు హెచ్ నారాయణరావుగారును రెవరెండు ఎస్. వి. జిడిడ్ గారును ప్రజాహిత ఉద్యమాభిమానులగు సమస్త జన కృతజ్ఞతకును పాత్రులు

తాత మనుమరాలిని చెరచుట

సామిరెడ్డిపేట వద్ద ఒక గ్రామములో ౭౨ సం॥ వయస్సుగల ఒక వైశ్యుడొకడు ౯ స॥ వయస్సుగల తన మనుమరాలిని చెరచినాడట

అధికారుల నిరంకుశత్వము

(ఒక విలేఖరి) పెద్దగుండవెల్లి

కాలస్థితి

వరిపైరు కోయబడుచున్నది పంటలు లాభకరముగా లేవు ధాన్యమునకు ధరలు లేకుండుటచే ఋణవిముక్తికి తెంపు వెదుక్కొనియని రైతులు కుందుచున్నారు పశువులకు గాలికుంటు వ్యాధి ఆగుచున్నది అందుచే రైతులును మరింత భయవిహ్వలులగుచున్నారు ఇంతవరకు ప్రమాదము జరుగలేదు భవిష్యత్తు దైవాధీనము

ఆరోగ్యము

ఈ గ్రామమెప్పుడు లేమగా నుండుటచే దోమలబాధ మిక్కుటముగా నున్నది రైతులెప్పుడు రోగబాధితులగుచుందురు కాని లక్ష్యముచేయరు గృహములనుండి కెడలు మురికినీరు పారుటకుగాను ప్రత్యేక కాలువలు లేకుండుట బజారులంతయు కలిమురికిగానుండును అందువలన లేమగా నుండును మలవిసర్జన గ్రామమెలుపల జేసిన దోషము కలుగునట్లు మలమంతయు కుళ్లి దుస్సహమగు విషవాయువు గ్రామమంతయు నిండియున్నది గ్రామ వారివరయిన వచ్చిన క్షణమునవే రోగపీడితులగుచున్నారు ఆరోగ్యముగా నుండుటకుగాను యెవరయిన సలహానిచ్చిన మాకేమియవసరము ప్రతివత్సరము సర్కారువారు సుమారు ౩౦౦ రూపాయిలు లోకల్ ఫండు వసూలు చేసుకొందురు ఆరోగ్య యేర్పాటులు చేయకూడదా యని ప్రశ్నించెయుదురు వీరు స్వయముగా చేసుకొనరు సర్కారువారికి మనవి చేయరు చివరకు రోగముల పాలగుచున్నారు

మునసబుగారిచే బాధ

కరువుగా కక్షివ్యాపారము చేయుచుందురు వీరిచే బాధలను నైజామువారై బుట్ట పద్దిరాలయ్య ద్రాక్ష గుండయ్య తిపిరెడ్డి మల్లయ్య అంకగోరయ్య మొదలగువారు తమతమ పశువులను భూములను నగలను చివరకు గృహములను యమ్మివేసి దాని పరగ్రామములకు వలసపోయి సుఖముగా కాలక్షేపము చేయుచున్నారు మొదటి సంవత్సరమున బుఱను ౨౦ లుండి మధ్యమధ్య కిస్తులు చెల్లించుచుండియు ౪౦ సంవత్సరాంతమువరకు అసలు మొత్తము ౧౦౦ లు కేవుగలరు

బీడీలు వ పుల్లలపెట్టె మామూళ్లు

మాడుదివముల క్రితము బీటీజవాను వచ్చి నాడుంగలను వంగుచోనుటి బీడీలు వ పుల్లలపెట్టె నివ్వవలయునన్నది ౮ ౧౨ దినాదు వచ్చుకోమటి గ్రామమున్నుండి వెళ్ళి మరియు దినము ఆరోజ యుక్తముగాబుకువేస్తున యున్న జవాను గ్రామ గొప్పచి కోమటింటి స్త్రీలను మామూళ్ళు యివ్వవలసినది బాధపెట్టి వెడలిపోయెను ఈ విషయము కోమటు విన్నవారై నంతు యివ్వకూడదని తీర్మానించుకొనిరి. మరునాడు వచ్చి జవాను వచ్చి సంగతంతయు కనిపెట్టి దబ్బులిచ్చి వెళ్ళించుకొని వెడలిపోయెను ముఖ్యకపట్టే కరీమొద్దీన్ ఆయాసపడ్లే గాను అవాసులవలన కోమటి వెట్ట వికవుతోయు చిన్న వాడై మరియు మామునసబుగారు స్త్రీల విషయమై మోపిన నేరమును విచారించ యక్కరలేదని ౮ ౧౨ సేవాశ్రమం నెలకొలిపెను. చినరాఘవరెడ్డిగారు మోపిన నేరమును యువకృతముగా స్వీకరించినచో మళ్లి రెండవసారి యుద్ధమునకు పాల్పడ నొవ్వరాదని బుద్ధిగరిపినారు యిది పౌరుడుగా మునసబులార్జున ౮ ౨౬ వైశ్యపక్షము వేయుచు మళ్ళీ యితర గ్రామములకు పోయినట్టుండి కట్టుదిట్టములను చేయుటకు హితవోపరిగి యక్కరలేదని వెడలెను

గిర్దావరులు

౮ ౧౬ నాడు గిర్దావరు రాగలరని వదంతి తెలిసెను సాయంత్రమువరకు గుజ్జ మరియు నిద్దరు జవానులు సామాను వచ్చిచేరెను కాని యజమానిలేదు తరువాత మరియొక గ్రామము గిర్దావరువచ్చి వెడలిపోయెను

వివిధవర్తుల సమాలోచనము

ఇటీవల [illegible] యొక్క [illegible] సంవత్సరము [illegible] జరిగినది. [illegible] లో [illegible] అను [illegible] జనులకు [illegible] ప్రకటించినారు.

[illegible] విజయనగరమునుండి

రోహిలా మరాఠావితంతు బాలికను చెరచుట

పాథిరి

ఇచ్చటి పోలీసు సబుఇన్స్పెక్టరుమీద పదయుకుసిరా యతులు పోయినవనియు, జిల్లాపోలీసు మదద్గారు పోలీసువారు తప్పువిచారణ జరిపినారు విచారణలో సబిన్స్పెక్టరు చేయుచున్న జులుము ఇతరదుర్మార్గములు బాగుగా బయటపడినవి. తమదద్గారుగారు సి.ఐ.డి. శాఖలో చాలకాలము పనిచేసిన వారైనందున చాలనిపుణతతో విచారణను నిర్వహించిరి. కావున సబిన్స్పెక్టరు విషయమున తగినచర్య జరిపి న్యాయము చేయుదురని విశ్వాసము జనులకు కలుగుచున్నది.

ఈగ్రామమున కోకమరాఠా వితంతువున్నది. ఆమెకు కూతురు ౧౪ సంవత్సరముల బాలికయున్నది. ఒకరోహిలావాడు బలవంతముగా యింటిలో ప్రవేశించి బాలికను చెరచె ను. ఎవరికైన చెప్పినచో ముక్కు కోసివేసెదనని బెదరించె ను. ప్రతిదినము కల్లుపారాయి త్రాగివచ్చి బాధించుచుండెనట. నాలుగైదు దినములతరువాత [illegible] విచారించు కొనుటకవకాశ మిచ్చెనట. మదద్గారుసాహెబ్ గారికిసంగతి తెలియరాగానే ఆతనివద్దకు [illegible] వచ్చినచోటికి వెళ్లవచ్చునని అభయమిచ్చుటయేకాక బాలికకైన బాధనిపర్యంతకి పోలీసుజవానులవెంట పంపించెను. గాలిప్పుడు [illegible] ధర్మసందిశిఖారు [illegible] యున్నారు.

విజయవిజయమునుండి.

నర్సింగీరు ఫ్యాక్టరీ దేవాలయం మొకద్దమా

పూనా

ఇచ్చటి నర్సింగీరు ఫ్యాక్టరీలో, ప్రభుత్వాంగీకారము లేనిదేవాలయము కట్టిన మొకద్దమాలో తాలూకాదారు గారు కరణమును బర్తరఫు చేసియుండిరి. కరణము మాజీదారిలో మురాఫా చేసికొని తనబాధ తప్పించుకొనెను అవగాఁ ఆ పోలీసులు కొని ఫ్యాక్టరీమాలీకును ప్రయుంటుకు రావ్వగారిని సుపుర్దుఖాకీ చేయుటకు [illegible] ఇప్పటి తాలూకాదారుగారు ఆవిషయములో అంగీకరించి ఆక్షేపణమును రద్దు పరచెను.

విజయవిజయమునుండి.

పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు యింట్లో దొంగలు

చిటగోపా

ఇక్కడి సన్యాసు కలెక్టరు ఆమదాబాదు సర్కిలు ఇన్స్పెక్టరు, పోలీసుశాఖ—గత ౧౧ తేది రాత్రియందు రాత్రివా దిక్కుమాలిన దొంగలుపడి రెండువేలరూపాయల విలువగల వస్తువుల, నగలు దోచుకొనిపోయిరి పోలీసువారు దొంగలను పట్టుకొనుటకై ప్రయత్నించుచున్నారు. కొని దొంగ [illegible] పేరుగ్రహము కనుపడుటలేదు.

ఇక్కడి క్రైస్తవ పోలీసు సుమారు ౩౦ మంది [illegible] ప్రార్థనలు జరిగెను.

విజయవిజయమునుండి.

గద్దపార చూపి రూ ౧౭౦౦లు గ్రహించుట

[illegible] జిల్లాలో చేరిన [illegible] అనే గ్రామములో రామయ్య అనే వాని యింటిలో ౧౧-౧౮-సం రి దొంగలు గద్దపారతో రామయ్యను కొట్టి చంపెదమని బెదరించి, ౧౭౦౦ పదిహేనువందల రూపాయలు నగదుయున్న యింట్లో కొంత నగలుకూడా దొంగిలించుకొని పోయినారు.

బాల్కి గోగ్రహణము

బీదరుజిల్లాలో చేరిన బాల్కి అనే గ్రామములో సంగప్పవయికరులు మొత్తము [౨] మనుష్యులు బీరయ్య అనే వారిని చాలా ప్రమాదమైన దెబ్బలుకొట్టి అతనివి పశువులు [ఆవులు బర్రె దొడ్లు] మొదలగునవి వాటిఖీమతు అందాజా ౨ రెండువేయిల రూపాయలు చేయును వీటిఅన్నిటిని దొంగిలించుకొని పోయినారు. ఈ కేసు ఆగ్రామమువారే వీరి [illegible] సి.ఐ.డీ వారు విచారణ చేయుచున్నారు.

గుట్టలో ఉరుము

గంగాధరమునుండి ౨ తేదీ తెలిసెను

౧౯ తే. మాఘము [illegible] ౫ గంటలకు గొప్పధ్వని వినబడెను ఆధ్వనిచే గ్రామవాసులు దిగ్భ్రమచెంది ఎటులో చని వారైరి. కొంతకాలము అనంతరం ఆమహాగడ్డ [illegible] గ్రామము సమీపములో వుండుకునిన గుట్టనుండి పెద్దరాతిముక్క పడిపోయినదని తెలియుటచేత వెంటనే వేలకొలది జనులు గుట్టవద్దకువెళ్లి చూచినారు. దానికి ౧౧౩౦ గజముల పొడవు కలిగియున్నది.

యాదగిరిలో ప్లేగు

యాదగిరి నుండి ౨౨ తే వారు యీవిధముగా తెలియుచున్నది. ఇక్కడకూడా ప్లేగు ప్రారంభం అయినది.

౨౬ దినాలనుండి యీ గ్రామములో ౨౦ మంది ప్లేగుచే ఆవరింపబడినవారున్న ౧౩ మంది మరణించినవారు గలరు. చాలామంది గ్రామమువిడిచి పోయియుండిరి. కొని దొంగలు అరిగి యిండ్లలో ప్రవేశించిరి. చాలా నష్టములు జరుగుచున్నవి.

యిష్తెహారు

మింజానిబునాయబు నాజం సాహెబు జిరాయత్

బహీమన్ నెల ౯ వ తేది ౧౩౪౩ ఫసలీ నాడు నల్గొండజిల్లాలో భువనగిరు తాలూకా ఆలేరు లో నుండునటువంటి వ్యవసాయశాఖవారి భూములను మూడవసారి వేలము (హర్రాజు) వేయుచున్నారు. ఈ భూములలో యు ౩౭-౬ యకరముల తరియు యు ౦-౩౦ బాగాయితియు యు ౨౫-౨౩ కుంటల ఖుష్కిభూమియు కలదు ఆలేరు రైలుస్టేషనుకు చాలాసమీపంన శిద్దిపేటకుపోవు రోడ్డు ప్రక్కన ఈ భూములున్నవి వీటిపసతి చాలాయొక్కువ భావులు (౮) కలవు (౨) కవేలు యుండ్లు కలవు గత ౧౭ సంవత్సరములనుండి యీభూములయందు సర్కారువారు సలిపిన కృషిచేత యిప్పుడు ఈ భూములయందు వచ్చు ఫలితము యింతింతయని చెప్పనలవికాదు వ్యవసాయదారులకు యింత క్రమించిన తరుణము లభింపదు కావలసినవారు ఆలేరుగ్రామంకు వచ్చి హర్రాజులో సవ్వాలు వ్రాయవచ్చును.

అబ్దుల్ రహీమాన్ శిద్ధిఖు. ౧౦తజం

ముతాలుకా సర్వేనెంబరు సర్కారిమజరా ఆలేరు.

నాసతనఖ్ నెంబరు	డివిజన్ నెంబర్లు	రఖ్బ యకర్	రఖ్బ గుంటా	పహాణి ఖసర
౧	౨	౩	౪	
౯	౧౧౩	౧౨	౧౦	ఖుష్కి
౧౦	౧౦౮	౧	౧౭	తరి
౧౧	౧౧౨	౧	౩	,,
౧౨	౧౦౯	౧	౧౩	,,
౧౩	౧౧౦		౨౫	ఖుష్కి
౧౪	౧౧౧	౧	౧౫	తరి
౧౬	౧౦౫	౨	౨	ఖుష్కి
౧౭	౧౦౪	౨	౩౯	,,
౧౮	౧౩౩		౮	బాగాయతి
౧౯	౮౪	౧	౩౫	తరి
౨౦	౧౦౬	౩	౨౯	ఖుష్కి
౨౧	౮౩	౧	౭	తరి
౨౨	౮౨	౧	౨౫	,,
౨౩	౮౧	౧	౧౬	,,
౨౪	౮౬	౧	౧౪	,,
౨౫	౮౭	౧	౨౫	,,
౨౬	౮౦		౨౪	,,
౨౯	౬౫	౨	౨	,,
౩౦	౬౬	౧	౩౯	,,
జుమలా		౪౦	౨౮	

నాసతనఖ్ నెంబరు	డివిజన్ నెంబర్లు	రఖ్బ యకర్	రఖ్బ గుంటా	జమీదా ఖసర
౧	౨	౩	౪	
		౪౦	౨౮	
౩౩	౬౭	౧	౧౬	తరి
౩౪	౭౧ ౭౫	౨	౧౮	,,
౬౨	౪౬		౩౫	ఖుష్కి
౬౩	౬౪	౧	౩౬	తరి
౬౪	౬౨	౧	౧౦	ఖుష్కి
౭౯	౫౮	౧	౧౩	తరి
౮౦	౮౯	౧	౧౦	,,
౮౧	౬౦		౨౯	,,
౮౨	౬౧	౧	౧౩	,,
౮౩	౮౮		౩౮	,,
౮౪	౮౫	౧	౨౯	,,
౮౫	౯౦	౧	౧౫	,,
౮౬	౯౧	౨	౧౧	,,
౮౭	౧౦౨		౨౫	,,
౮౮	౧౦౧	౧	౩౩	ఖుష్కి
౮౯	౧౦౦		౭	బాగాయతి
౬౫	౬౩		౧౫	,,
౩౨	౭౨ ౧౭,		౩౮	తరి
కులు జమ్లా		౬౩	౧౯	

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ మార్గశీర్ష శు॥ [illegible]
గురువారము

గస్తీ నిషాన్ ౫౩

విఖ్యాతమగు నీ గస్తీ జారీఅయిన దినము ౧౭ దై ౧౩౩౯ ఫసలి కనుక గత ౧౭ దైనాటికి దీని యాయువులో నాల్గువత్సరములు గడచి అయిదవ సంవత్సర మారంభమైనది

ఈ గస్తీవలన దేశీయుల స్వాతంత్ర్యమునకు కలుగుచున్న యాటంకములు పలుమారు పత్రికా ముఖమున వరింపబడినవి దీనిమూలమున ఆవబడిన గొప్ప ప్రజాసమావేశములలో ఆంధ్రమహాసభయు, ప్రజావిద్యామహాసభయు చెప్పదగియున్నవి

గడచిననాల్గువత్సరములలో నీవిషయమున పత్రికాముఖముననేకాక మహాసభలయందెన్నియోమారులు ఖండనములు జరిగినవి. ప్రత్యేకముగా హైద్రాబాదు నగరమున ప్రథమవత్సరాంతమున బ్రహ్మాండమగు ఖండనసభ జరిగియుండెను. రెండవవత్సరాంతమున మరల నట్టిసభయే సమావేశమైగస్తీని రద్దుచేయుటకుప్రభుత్వమువారు ప్రార్థింపబడిరి మూడవవత్సరాంతమున సభాసమావేశమునకై వేడగా ప్రభుత్వమువారు సభకనుజ్ఞనీయక ప్రభుత్వమువారివద్దికి గస్తీకమిటీసభాసదులను రాయబారము (డిప్యుటేషను) తీసికొని వచ్చుట మంచిదని సూచించిరి కమిటీవారందు కంగీకరించి, ప్రభుత్వదృక్పథము మారినదని యూహించి శ్రీయుత రామచంద్ర నాయకుగారి అధ్యక్షతతో విఖ్యాతులగు హిందూమహమ్మదీయ నాయకులుగల యొక రాయబారమునంపి లిఖితమగు నొక విజ్ఞప్తిని అర్పించుకొనుచు, ఈ గస్తీ దేశాభివృద్ధి నెట్లడ్డగించుచున్నదియు వివరము సమర్పించిరి. అట్టి విజ్ఞప్తితోబాటు అనుజ్ఞ నిరాకరింపబడిన పదిసభల పట్టికను దాఖలుచేసిరి ఈ రాయబారమును రివిన్యూ పోలీసు శాఖామంత్రి వర్యులు ఆహ్వానించి, శ్రద్ధగా వారివిన్నపము నాలకించి, ప్రభుత్వమువారియెదుట ప్రజాభిప్రాయమును విశదీకరించి సాధ్యమైన తోడ్పాటు నచ్చెద మని సెలవిచ్చిరి కాని తరువాత గస్తీ కాఠిన్యమునమార్పుకలిగించుటకు బదులుగాదానిని సమర్థించుచు ప్రభుత్వమువారొక "కమ్యూనిక్" ప్రకటించిరి దీనిలో రాయబారము వచ్చిన సంగతిగాని, వారి విజ్ఞప్తి యుల్లేఖనముగాని కనుపడదు పత్రికలలో నీగస్తీవిషయమున నేవో సంగతులు ప్రకటింపబడినవనియు, అవి ప్రభుత్వమువారి దృష్టికి తేబడినవనియు కమ్యూనిక్కులోని యుపోద్ఘాతము. "మా రాయబారముయొక్క పర్యవసానమేమో"నని కమిటీవారు ప్రభుత్వమువారిని విచారించిరి నెలలు గడచిన[illegible]గాని దానికి ప్రత్యుత్తరము రాలేదు "ఇకవచ్చు[illegible] ఇకవచ్చును" అని ఎదురుచూచుచుండగనే నాల్గవ సంవత్సరము పూర్తియైనది. నాల్గవ వత్సరాంతమున [illegible] సమావేశమునకై దరఖాస్తు పెట్టుచుండిరట్లుగాని మూడవ వార్షికసభకే దొరకని యనుజ్ఞ నాల్గవ వార్షికమునకు దొరకునాయను నిరాశచే మనుకొందిరట! దరఖాస్తు పెట్టియుండిరను నిశ్చయముగను [illegible]దేమో!

ఏదైనను, ఈవిషయము చాల ముఖ్యమైనదని మాతలంపు కమిటీవారు ముందేమి చేయుదలచిరో తెలియదుకాని, ఒకకోటి పదులబదిలక్షల ప్రజల స్వాతంత్ర్యమును నిరోధించుచున్నట్టియు, శాంతికాలమున ప్రపంచమందలి ఏ నాగరక రాష్ట్రమునందును అమలులో నుండనట్టియు, శాసన నిర్మాణసభయుండగా వేరొకమార్గమున ప్రజల నైసర్గికహక్కులను మితపరచునట్టియు-నీగస్తీ మహోన్నతవహించిన మన ప్రభుత్వమువారికి కీర్తి తేజాలదని మావిశ్వాసమును సవినయముగ మనవిచేయుచున్నాము. ఎంత తెలివితక్కువవారైనను ఈ రాష్ట్రములోని ప్రజలందు విద్య, విజ్ఞానము, ఆత్మగౌరవభావము హెచ్చుచున్నది ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల వార్షికసభయందు అంగీకరింపబడిన తీర్మానములయొక్కయు, ఇటీవల సమావేశమైన "ముల్కీయుద్యమ" సభలయొక్కయు వైఖరి ప్రజాదృష్టిని ప్రభుత్వమువారికి తెల్పుటకు చాలియున్నది పైన నుల్లేఖింపబడిన సభలు కేవలము హిందువుల దృక్పథము దెల్పునవికావు వానిలో పాల్గొనినవారు నూటికి ౭౫ మంది మహమ్మదీయసోదరులు దేశీయుల హక్కులకై ఇదివరకు ఎక్కువ యుత్సాహముచూపనిమతము వారగు యువకులు ఆందోళనము నారంభించియున్నారు ఈపరిస్థితులు ప్రభుత్వమువారు గమనించి, గస్తీని పూర్తిగ రద్దుపరచుటయో ప్రధానవిషయములందు కాఠిన్యమును తగ్గించుటయో, యుత్తమ రాజనీతికి లక్ష్యముగ నుండగలదని సూచించుటతో ప్రస్తుతము తృప్తినొందుచున్నాము

ముసల్మానుస్త్రీల విడాకుల చిత్తుచట్టము ([illegible])

[illegible]

౧ భర్త నయమగుటకు సాధ్యముకాని లేక అంటువ్యాధి సంబంధమైన రోగముతోగాని లేక ౧ సంవత్సరముకంటె ఎక్కువకాలము ఉన్న వ్యాధితోగాని, లేక సంభోగసుఖమును అసాధ్యము చేయునట్టి వ్యాధితోగాని బాధపడుచున్నయెడల

౨ భర్త కుష్ఠరోగముతో బాధపడుచున్నట్లో [illegible] వలన భార్యయొక్క ఆరోగ్యమునకు అపాయము కలుగవచ్చునని, లేక ఆమెకు చిక్కుసంభవించునని గాని భయమున్నయెడల

అయితే వివాహకాల మప్పటికి భార్యకు భర్త అటువంటి రోగముతో బాధపడుచుండినట్లు తెలిసియుండినను లేక అట్లు తెలియుటకు తగిన కారణమున్నను, ఆమెకు [illegible] పొందు హక్కు ఉండదు

౩ భర్త ఎక్కడనున్నాడనది తెలియకపోయినను లేక భర్తకు దీర్ఘకాల కారాగారవాసము విధించినను

భర్త భార్య జీవయాత్రకు తగినంత ఏర్పాటుచేసియుండినచో భార్యకు విడాకుల పొందుటకు హక్కు [illegible] ఉండజాలదు

మతియు భర్త జాడ తెలియలేదని చెప్పబడినప్పుడు కోర్టువారు అది నిజమని రుజువుచేయుటకు భర్త బంధుమిత్రుల నుండి సాక్ష్యము తీసికొనవలెనని యున్నది,

౪ భర్త భార్యను సరిగా చూచుటలేదనిగాని క్రూరముగా చూచుచున్నాడనిగాని భర్త భార్యతోకూడా నుండుటకు నిరాకరించుచున్నాడనిగాని చెప్పబడినప్పుడైనను లేక ఆయన ఆమెను భరించుటకు ఇష్టము లేకపోవుటగాని లేక [illegible] పోవుటముగాని క్రౌర్యమని తలంచినప్పుడైనను కోర్టువారు విడాకులను అంగీకరింపవచ్చును.

౫ భార్య వివాహకాలమున అంటువ్యాధివలనగాని [illegible] వ్యాధివలనగాని బాధపడుచున్నదను కారణముచే ఆమెను భర్త వదలిపెట్టుటకున్న బిల్లులో ఏర్పాటుగలదు. అయితే భర్తచేసిన [illegible] కొంతహారము [illegible]

మైనరుల పెండ్లి

౧ మైనారిటీ వయస్సులోని స్త్రీపురుషులకు పెండ్లిజరిగియుండి ఆపెండ్లికి బాధ్యులు వధూవరుల తండ్రులుగాని తాతలుగానికాని కాక యితరులై యుండినపుడు మైనారిటీ వయస్సు వచ్చినతర్వాత వధూవరులు అంగీకరించినసేగాని ఆ వివాహము కోర్టులో చెల్లజాలదు.

౨ తండ్రిగాని తాతగాని వధువుయొక్కగాని వరునియొక్కగాని మైనారిటీవయస్సులో పెండ్లిచేసియుండి, అట్లు పెండ్లిచేసినవారు మైనారిటీ వయస్సుపొందగానే విడాకుల హక్కును కోరియుండి కోర్టువారుకూడ అట్టివివాహము విడాకులకై పిటీషను పెట్టినవారి శ్రేయస్సునకు భంగకరమని తలచినపక్షమున విడాకులకై ఉత్తరువునీయవచ్చును కాని పిటీషను పెట్టినవారు మైనారిటీవయస్సు పొందినవెంటనే ఆవివాహమును నిరాకరింపని పక్షమున [illegible] విడాకుల పొందుహక్కు ఉండదు. పిటీషను పెట్టినది భార్యయగుచో ఆమెకు మహరము పొందుహక్కు ఉండును.

మతంలో చేర్చుకొనుట

భర్తగాని భార్యగాని [illegible] వివాహ బాధ్యతలనుండి తప్పించుకొనుటకుగాను [illegible] ను మార్చుకొన్నను విడాకులహక్కు [illegible]

బరారు రాజ్యభారము జయము!

హిజ్ ఎక్సలెన్సీ వైస్రాయ్

హె. ఎ. హ. నిజామువారి

విద్యున విందుసందర్భమున చేసిన

ఉపన్యాసము

తా ౧౧-౩౩

(నాటి గణ. ౮-౩౦)

మహాఘనత వహించిన ప్రభువుగారూ,

విదుషీమణులారా, సభాసదులారా,

నాయొక్కయు నాభార్యయొక్కయు ఆరోగ్యము కొరకై హె. ఘ. వ. నిజాము ప్రభువుగారిచే ప్రతిపాదింపబడిన టోస్టుకొరకై మీరు ప్రకటించిన యుత్సాహమునకుగాను కృతజ్ఞతను దెలుపు నీ సందర్భమున లేచిలేచినాను, నేను ౧౮ సంవత్సరముల క్రింద హైదరాబాదు నగరమును దర్శించిన సంగతి జ్ఞాపకమునకు దెచ్చుచున్నాను. అప్పటికి మహాఘనత వహించినమీరు, అంతకుపూర్వము రెండు శతాబ్దముల క్రిందనుండి అసఫ్‌జాహీ వంశమువారు వహించుచుండిన రాజ్యభారమును పూని నాల్గు సంవత్సరములే యైయుండెను. అప్పుడు మనకు కలిగిన పరిచయము త్వరలో స్నేహముగ మారెను. ఆ సౌహార్దము కాలముతోపాటు వికసించినది. ఇట్టి స్థితిలో మామిత్రులైన మ. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యుని యాతిథ్యమును పొందు నవకాశము కలుగుట నాకెంతయు ఆనందదాయకముగా నున్నదని మీకు నమ్మకము కలిగించుచున్నాను.

ఈ పదునెనిమిది సంవత్సరములును ప్రపంచముయొక్కయు, హిందూదేశముయొక్కయు, హైదరాబాదుయొక్కయు చరిత్రమునందు అంతకు పూర్వము గడచిన ఇరువది తరముల కాలముకంటె ఎక్కువ ముఖ్యములైనవి. ఇట్టిమార్పులమధ్య నేటికాలమున అధికారము వహించియున్నవారి జీవితములందలి గొప్పభాగమునందు వీరుమిక్కిలి అతురతను పొందియుండెనో వారివైపు దృష్టి మరలించుటకై ఈ రాత్రి మిమ్ము ప్రేరేపించుట నాయుద్దేశముకాదు. మనమీరాత్రి మాట్లాడదగినట్టి ఒకవిషయము మనగూర్చి మాత్రమే. బ్రిటిషు ప్రభుత్వమునకును వారిస్నేహపాత్రులైన మిత్రులకును మధ్యగల సౌహార్దమును గూర్చిమాత్రమే తలంచుట శ్రేష్ఠతరమగును. ఇదివరకు అనేక రాజప్రతినిధులకును హైదరాబాదు నిజాముప్రభువులకును కలిగియుండిన స్నేహభావమే నేనిదివరకు చెప్పినట్లు మహాఘనతవహించిన మీకును నాకును కలిగియున్నది. ఈ స్నేహమే ఈ సమయమున నిరత ఆనందకరముగనున్న హైదరాబాదును దర్శించుటకు ప్రేరేపించినది.

కొన్ని వారముల క్రింద మహాఘనతవహించిన మీరు మొదటి మనుమడు జన్మించినదని తెలిసి నాకు ఢిల్లీలో నందినది. ఈశకువు మహాఘనతవహించిన మీకు ఆనందమును, తన వృద్ధివంతములగల ఉత్తమవంశములకు గౌరవమును దెచ్చునాకయని ప్రార్థనమునందు నేను మ. ఘ. వ. మీతోను, తమ పుత్రునియొక్క తలిదండ్రులతోను, మీప్రజలతోను ఏకీభవించుచున్నాను.

రాజ్య పరిపాలన పదవినుండి నేను చేసినపనిని గూర్చి మ. ఘ. వ. మీరు చేసిన జ్ఞాపనమునకుగాను కృతజ్ఞతను తెలుపవలసియున్నది. నాయందలి లోపములను నేనెప్పుడో గ్రహించినను అయినను, హిందూదేశీయులకు శాంతియు, స్వాతంత్ర్యమును కలిగించుటకును నాయొక్కగా వచించినట్టి, [illegible] దేశీయులకు [illegible] అనగా బ్రిటిషు సామ్రాజ్యముయొక్క ఛాయా భాగ్యమును బ్రిటిషుకిరీటముక్రింద, పరిపూర్ణపరమును సమభాగము పొందునట్లు చేయుటకును, నాశక్తికొలది యత్నించితినని నేను ధైర్యముగా చెప్పగలను.

[illegible] ఎంతో తీవ్రమైయున్న హిందూదేశము [illegible] ఫెడరేషను (సమాఖ్య పరిపాలన) [illegible] మ. ఘ. వ. మీరు ప్రభుత్వకాలమున [illegible] నేను

ప్రభుత్వకాలమున గొప్పతనము పెంపొందుచున్నది. అందువలన జరిగిన అభివృద్ధిని మ. ఘ. వ. మహామంత్రి మండలములోని ముఖ్య సభ్యులు దీర్ఘకాలములవరకు ఉంచి సహాయము చేయుటలో మీ ప్రభుత్వము చేసిన త్యాగమును నేను బాగుగా గమనించియున్నాను. నా పూర్వమిత్రులైన సర్ కృష్ణప్రసాదుగారి భుజములపైనను, మంత్రి మండలముయొక్క ఇతర సభ్యులపైనను ఆధారముగా పడిన కార్యభారమును, మ. ఘ. వ. మీకిదివరకే ఒప్పజెప్పియున్నారు. ఈయుద్యోగములలో మ. ఘ. వ. మీరాజ్యమున జరిగిన అభ్యుదయమును పరిపాలనాభివృద్ధిని నేను ఎంతయో ఆనందమును పొందితిని.

హైదరాబాదునకును, హిందూదేశములోని మిగతభాగములకును ఈసదిసంవత్సరములు చాల తీవ్రమైనవి. అయినను గడచిన మూడుసంవత్సరములనుండి మనను ఆవరించియున్న ఆర్థిక మాంద్యముయొక్క కష్టములను మీప్రభుత్వము సహించి నిలువగలిగినందువలనను, ప్రతి సంవత్సరాంతమునను సరసమగు ఆదాయవ్యయపట్టీ (బడ్జెటు) సిద్ధపరచగలిగినందులకును, మీ పరిపాలనముయొక్క అనేకశాఖలలో సంభవించియున్న అభివృద్ధిని వరుసగా చూపగలిగినందుకును నేను మిమ్ము ఉత్సాహపూర్వకముగ అభినందించుచున్నాను. నేను ఉత్తేజించిన బహుళ సంఖ్యాకములును, వివిధములును అగు యభివృద్ధులయొక్క వివరముల వర్ణించుచు మిమ్ము తొందరపరచుట నాయుద్దేశముకాదు. అయినను జిల్లాలలోనున్న మీప్రజల కొరకు మీరు అతురతనొంది భూమ్యాదాయపు పన్నులలో ఉదారముగ తగ్గింపుచేసినందునకును, వ్యవసాయికమగు మీదేశమున నివసించు వ్యవసాయదారుల ఆర్థికస్థితిని బాగుచేయుటకై స్థిరమగు పద్ధతులను నిర్మించినందునకు మిమ్ము నేను పొగడకుండనుండలేను. నిజాంసాగరమును పూర్తిచేయుట రోడ్లపైనను, రైళ్ళపైనను రాకపోకలను విస్తరింపజేయుట, వైద్య సంబంధమైనట్టియు ఆరోగ్య సంబంధమైనట్టియు కట్టడములు, మ. ఘ. వ. మీరాజ్యముయొక్క ప్రజాజీవితమునందలి సామాన్యాభివృద్ధి ఇవియన్నియు హైదరాబాదు రాజ్యమునకు సహజమగు ఉత్తమ ఆర్థికవిధానమువలననే సుసాధ్యములైనవి.

రాబోవుచున్న హిందూదేశపు ఫెడరేషను విధానమునందు బరారుయొక్క స్థానము ఎట్టిదిగా నుండవలయునను విషయము ముఖ్యసమస్యనుగురించి గతవత్సరమునుండి జరుగుచుండిన కార్యాచరణములు జయప్రదములైనవని బహిరంగముగా యీరాత్రి ప్రకటింపగల్గుట నాకు ప్రత్యేకానందమును కలిగించుచున్నది. ౧౯౦౨ సంవత్సరమున చేసికొనబడిన కరారు ప్రకారము బరారు ప్రాంతము మ. ఘ. వ. మీరాజ్యములోనిదై యుండియు, మధ్యపరగణాలలో నొక భాగముగా పరిపాలింపబడుచుండినది. మధ్యపరగణాలలో నొకభాగముగా పాలింపబడుచున్న ఇప్పటి ఏర్పాటులలో, సాధ్యమైనయెడల ఎట్టి మార్పులను చేయకయే, బరారు ప్రాంతమును ఫెడరలు విధానములో చేర్చుకొనుటకుగాను మ. ఘ. వ. నిజాము ప్రభువుగారి యంగీకారమును పొందుటకై మేము అతురులమై యుంటిమి. హిజ్ మెజస్టీగారి (బ్రిటిషు) ప్రభుత్వము, బరారుప్రాంతమునకు మ. ఘ. వ. నిజాముయొక్క ప్రభుత్వమును మరల స్థిరపరచుచున్నారు కిమకే మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు ఇప్పుడాలోచనయందున్న రాజ్యాంగశాసనముగాని బ్రిటిషుఇండియాలోని ప్రాంతములకు వర్తించునట్టి శాసనభాగములుగాని ఆమలులోనికి తేబడునప్పుడు, తన రాజ్యములో నిదగు బరారు ప్రాంతము ఫెడరేషను వశము చేయుటకు అంగీకరించుచు, హిజ్ మెజస్టీగారి రాజ్యములోని మధ్యపరగణాలను ప్రాంతముతో గలిపి, మధ్యపరగణాలును బరారును అను పేరుతో రెండును ఒకటే ప్రాంతమైనట్లు ఆట్టే పాలింపబడవలయునని కోరుచున్నామని మ. ఘ. వ. నిజాము ప్రభువు మాకు అభయమిచ్చిరని తెలుపుటకు చాల సంతోషించుచున్నాను. బరారుప్రాంతము విషయమున మ. ఘ. వ. మీకోరికలను నెరవేర్చుటకును, మ. ఘ. వ. మీపాలకత్వమును బరారుప్రాంతమున చిహ్నించుటకును ఏయే విధములగు ఏర్పాటులు చేయబడునో వానివివరములను విమర్శించుట ఈసమయమున అనవసరము. బరారుమధ్యపరగణాల ప్రాంతము క్రిందనే యుండినను భవిష్యత్తున జరుగబోవు ఏర్పాటులు బరారు పాలకత్వము నిస్సంశయముగా బ్రిటిషు ప్రభుత్వముయొక్క విశ్వాసపాత్రుడైన మిత్రునిదేనని యుండునట్లుగా జరుపబడునని, మ. ఘ. వ. మీరు తృప్తిచెందియే యున్నారు.

విదుషీమణులారా, సభ్యులారా, మీరులేచి, మ. ఘ. వ. హైదరాబాదు ప్రభువగు నిజాముయొక్క ఆరోగ్యమును సుఖమును, సౌభాగ్యమును గోరుచు ఆయన చిరకాలము తనప్రజలను తృప్తిపడునట్లుగా పాలింప ప్రార్థించవేడుచున్నాను.

స్థానిక వార్తలు

వైస్రాయిగారికి స్వాగతము

నిన్న బుధవారమునాడు హైదరాబాదు నగరమంతయు ఉత్సవముగా నుండెను. రాజప్రతినిధి దంపతులు పోవు మార్గమంతయు జెండాలతోను కొగిరపు తోరణములతోను కమానులతోను చూడరమణీయమై యుండెను. రాజప్రతినిధిగారి స్పెషలువచ్చుటకు చాలకాలము ముందునుండియే నాంపల్లి రైల్వేస్టేషను ప్లాటుఫారమంతయు సంస్థానముయొక్కయు రెసిడెన్సియొక్కయు గొప్పగొప్ప ఉద్యోగులతో నిండియుండెను. గార్డ్ ఆఫ్ ఆనర్ ఒసంగుటకై హైదరాబాదు లాన్సర్లు నియమింపబడిరి. సరిగా ౧౦ గం ౨౦ ని లకు మ. ఘ. వ. నిజాంప్రభువుగారు వచ్చిరి. అంతకు కొద్దికాలముముందే రెసిడెంటు దొరగారు డి. జి. మెకంజీగారు వచ్చియుండిరి. మొదట పైలట్ బండి సరిగా ౧౦ గం ౧౫ నిమిషములకు వచ్చినతర్వాత ౧౦ గం ౩౦ ని లకు వైస్రాయిగారి స్పెషలు బండివచ్చెను. వెంటనే ౩౧ గన్నులు కాల్చుటచే స్వాగతమీయబడెను. రైల్వేస్టేషనునుండి ఫలక్నుమావరకు రాజప్రతినిధి దంపతుల దర్శనమందు ఉత్సాహులైయున్న ప్రజలు గుంపులుగా బారులు తీరియుండిరి. రాజప్రతినిధిగారు ప్లాటుఫారముమీది కిదిగగానే హైదరాబాదు ఇంపీరియల్ సర్వీస్ లాన్సర్సునుండి ఏర్పడిన గార్డ్ ఆఫ్ ఆనర్ సెల్యూటునిచ్చెను. అంతట బ్యాండు వాయించబడుచుండ జాతీయగీతము పాడబడెను.

అంతట ఈగొప్పవారు రాజప్రతినిధి దంపతులకు పరిచయము చేయబడిరి సాహెబ్ జాదా నవాబ్ ఆజంజాబహాదర్ గారు, సాహెబ్జాదా నవాబ్ మొఅజంజాబహాదర్ సాహెబ్జాదా ... సలబత్ మరియుబసలత్ జంగ్ బహాద్దరు మహారాజాకర్ కిషన్ ప్రసాద్ బహాదర్, నవాబ్ ... నవాబ్ ... బహాద్దరు, సర్ అక్బర్ హైదరి సర్ రిచర్డ్ ... నవాబు అఖీల్ జంగ్ బహాదర్ నవాబు మెహిదీయార్ జంగ్ నవాబు ... యార్ జంగ్ బహద్దరు బ్రిగేడియర్ మీర్జా ... బేగ్ సర్దార్ బహాదర్

తర్వాత సైనిక, సివిలు ఆఫీసర్లనూ పరిచయము చేయబడిరి రాజప్రతినిధి గారు గార్డ్ ఆఫ్ ఆనరును పరీక్షచేసిన తర్వాత ... అక్కడ హైదరాబాదు ... గార్డ్ ఆఫ్ ఆనరు ఏర్పాటు చేయబడియుండెను అదంతయు చూచి ... తర్వాత రాజప్రతినిధిగారు ... రాజప్రతినిధిగారితో కూడ మోటరుకారులో ... రెండవకారులో రాజప్రతినిధి గారికలియు రెసిడెంటు దొరగారును వెనుకబోవుచుండిరి ఆ వెనుక మూడవకారులో నవాబు ఆజంజాబహాదర్ గారును ... ఏ డి సి యున్నూ ఉండిరి నాల్గవకారులో రాజప్రతినిధిగారి కుమారుడగు లార్డ్ ... నవాబు మొఅజంజాబహాదర్ రాజప్రతినిధి గారి ... ఏ డి సి ఉండిరి ఈవిధముగా రాజప్రతినిధిగారు ... పోవుమార్గము పొడవునను సంస్థానపు రెగ్యులర్ సేనలు ... ఉండెను రెండుమూడు ... మార్గమధ్యమున ... విద్యార్థులున్ను ... నిలిచి ... రాజప్రాసాదమువద్దకు చేరగానే సికింద్రాబాదు ... గన్నులు ప్రేల్చబడెను ... గార్డ్ ఆఫ్ ఆనరు ...

సారంగి మరచిపోవద్దు. ... పోయి ... మంచి ... కొనవలెను

వి. యస్. శాస్త్రి అండుసన్సు

సైంటిఫిక్ ఆప్టిషియన్సు
సాండర్సు వీధి
సికింద్రాబాదు. దక్కన్

భగత్ లాల్ నారాయణ్ జీ అత్తరువ్యాపారము
పత్థర్ ఘాట్ హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరు తైలము ... అమ్మబడును

క్రొత్తమార్కెటు యొక్క పగిడీని తొలగించుట

ప్రభుత్వ వార్తాపత్రికవారిట్లు తెలుపుచున్నారు.

సర్కారువారి విద్యుత్ శాఖవారు, కుంటరోడ్డు క్రొత్త మార్కెటువద్ద అయిదు ఎలెక్ట్రిక్కు దీపములతో ఒకస్తంభము తయారు చేసియుండిరి. దానిచుట్టును మీద మన ప్రభు చిహ్నముగా పగిడీని యేర్పరచిరి. ఏర్పరచుటలో మరేవుద్దేశమును లేదుకాని దానివిషయమై కొన్ని పత్రికలలో ఆక్షేపణలు బయలుదేరినందున తీసివేయబడినది.

విలువయైన జవాహిరి నగలయొక్క వేలము

బొంబాయి హైకోర్టు 1932 సంవత్సరపు దావా నెం. 407 డిక్రీని గురించి తారీఖు 8 మరియు 9 వ డిసెంబరు 1933 [శుక్రవారము మరియు శనివారము రోజులలో] మహమ్మద్ రహీమ్ ఖాను, అక్షనరు, వేలము మూలకముగా అమ్మకము, జరుపుదురు

మహమ్మద్ రహీమ్ ఖాన్ ఆక్షను హాలులో

స్టేషనురోడ్డు, నాంపల్లి, హైదరాబాదు దక్కన్

మిక్కిలి విలువగల జవాహిరీలు, మెడగాలసులు, వుంగరములు, చెవుల ... పుల్లలు, చీరలకు అంటించునిన్నలు మొదలగునవి కావలసినవారు వీటినిచూచుటకు వేలమునకుముందు రెండురోజులనుంచి వీలుగావుండును స్త్రీలకు ప్రత్యేకస్థలము

మహమ్మద్ రహీమ్ ఖాన్ అక్షనర్,
స్టేషనురోడ్, నాంపల్లి.

మఖమల్ బ్లాంకెట్

మొదటిసారి నూతనవిధముగా యిప్పుడేవచ్చినవి మనోహరమైనవి ఈకాలపు పద్ధతికి అనుకూలమైనవి సిలుకువి మిక్కిలి మృదువైనవి చాలాకాలము పనియిచ్చుటలో వీటినిమించిన మాలుమరియొకటి యింతవరకులేదు తప్పక పరీక్షించిచూడుడు. సమయము మించిన చిక్కుటదుర్లభము. కాన త్వరపడుడు లాభమును పొంది అనుభవింపుడు

ఆర్. ఆర్. గోపాల్, ఒట్టెవర్తకుడు
... బిల్డింగు పత్తర్ గట్టి హైదరాబాదు - దక్కను

1918 సం||రంలో స్థాపితము

వి. యస్. శాస్త్రి అండ్ కో

సైంటిఫిక్ ఆప్టిషియన్సు
సాండర్సురోడ్డు సికింద్రాబాదు దక్కన్

16 సంవత్సరములనుంచి నేత్రపరీక్షచేయుటలోను, లెక్కప్రకారం అద్దములు తయారుచేసి సరి అయిన ఫ్రేములో బిగించి న్యాయమయిన ధరలకు గ్యారంటీగా సప్లయి చేయుటకేగాక అనేక సౌభాగ్యవంతులు ... నేత్రములు పరీక్షచేయించుకొని తగిన అద్దములు పొంది సుఖింపుడు

V S SASTRY & SONS
Sceintific Opticians
Saunders Road
Secunderabad—Dn

ప్రధానమంత్రి

జీవితయాత్ర సుఖముగా గడుపుటకు ... ప్రకృతి సౌందర్యమును ... దర్శించి ... ప్రధానమంత్రి ... మార్గమున దూరదృష్టి కలిగియుండవలెను ... రాజ్యము ... అద్దములు ... నేత్రబాధ ... సమయమందును ... నేత్రవైద్యుని సలహాపొంది తగిన ... మనశ్శాంతిని పొందుడు

అహమదాబాదు కాలికో జూబిలి అండ్ అసర్వా

మిల్లుగుడ్డల అంగడి

౨౦౧౦ - ౨౦౧౧, పత్థర్ గట్టి, హైదరాబాదు, దక్కన్

వద్ద


కొంచెము తొంగిచూడుడు

అక్కడ చేతిరుమాలులు మొదలుకొని గొప్పరకపు కోటుగుడ్డలు, పట్టుగుడ్డలు, సూటుగుడ్డలు చీరలు, శాలులు, నాయిలులు, ... డ్రిల్లులు, ... క్లాత్ లు, పాప్లిన్, ధోవతులు, మల్లులు, పక్కగుడ్డలు, డ్రిల్లులు, కుట్టుదారము, ఉండలు, ... లు—

ఇవన్నియు చాలాక్రొత్తరకములలోను మేలురంగులలోను దొరకును

స్వచ్ఛమైన స్వదేశీగుడ్డలను కొనుడు.

యస్. నానాలాల్ అండు కో.
సోల్ సెల్లింగు ఏజంట్లు,



శ్రీ. శే. మాడపాటి సరోజినిదేవిగారు

బెంగుళూరు అమెచూర్ డ్రెమాటిక్ సొసైటీయొక్క గౌరవ కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నాడు — ౧౯౦౬ లో నెల్లూరులో నొక గొప్ప శ్రోత్రియ కుటుంబమునందు జన్మించిన మాడపాటి సరోజినిదేవి నవంబరు ౨౨ నాడు పగలు ౧౧ గంటలకు మల్లేశ్వరములో తన యింటివద్ద స్వర్గస్థురాలాయెను పోయిన సంవత్సరమునుండి ఆమె జబ్బుగానుండెను ఇప్పుడు ఆమె భర్తయు, చిన్నబిడ్డయు, ముసలిఅత్తయు, ఇంకను అనేకులు మిత్రులును దుఃఖింపవలసివచ్చినది హైద్రాబాదులో ఆమెచేరని స్త్రీసంస్థయేలేదు ఆమె కార్యదర్శినిగానో, అధ్యక్షురాలుగనో పనిచేసియుండెను,

ఆమెభర్త మాడపాటిరామచంద్రరావు,గారు బి ఏ యల్ యల్ బి హైద్రాబాదులో నుండును ఆయన ఆమెలో రంగస్థలములో నాట్యకళను పోషించు గూఢశక్తిని గ్రహించి ఆమెకు కావలసిన స్వాతంత్ర్యము నొసంగియుండెను.
ఆమెను మొదట బళ్లారి రాఘవాచార్లు, బి ఏ బి యల్ గారు ౧౯౨౭ లో అమెచూర్ డ్రమాటికు అసోసియేషనువారికి పరిచయముచేసిరి. అది మొదలుకొని ఆమె కర్ణాటకాంధ్ర రంగస్థలములకు పట్టుదలతో సేవజేసెను. ఆమె రంగస్థలములో నటించిన కాలమంతయు బళ్లారి టి రాఘవాచారిగారి నాయకత్వమునకుదగిన నాయికాపాత్రధారిణియై యుండెను ఆమె లీలావతి,సత్యభామ, రుక్మిణి, సావిత్రి, కమలా, రోషనారా, చాణక్యసంయుక్త, సుభద్ర, సతి, మండోదరి వేషములను బెంగుళూరు, మైసూరు, మదరాసు,హైద్రాబాదు ప్రజలు మరువజాలరు

మైసూరు ప్యాలెస్‌లో కన్నడములో మండోదరిగా నటించుటయే రంగస్థలమునందు కన్పించుటకు కడపటిసారి ఆమె గతించినందువలన ఆంధ్ర కర్ణాటక రంగములకు తీరని లోటంత గల్గినది.

రోములో ౨౮౦౦ బాలికల పెండ్లిండ్ల హడావిడి

కొన్నిసంవత్సరములక్రిందట రోములు పుట్టుకలు నానాటికి తగ్గుచున్నట్లు కనుపెట్టబడినందున ప్రభుత్వనియంత (ఇటలీ డిక్టేటరు) ఆగుము స్సోలినిగారు ౨౫ ఏండ్లకున్న, ౬౦ ఏండ్లకును మధ్యనుండు బ్రహ్మచారులందరిపై పన్నువిధించి వసూలుచేయసాగిరి వయస్సును ఆదాయమునుబట్టి ఆపన్ను ౭౪ లిరింగుల మొదలుకొని ౨౫౦ పౌనులవరకు [ప్రతిసంవత్సరమునకు] ఉండును ఈవసూలైన ధనముతో పెండ్లిలను ఉచితముగా జరిపించుటకును దరిద్రకుటుంబముల పోషించుటకును సహాయము చేయబడుచున్నది

౧౯౨౧ లో సెన్సస్ పోలినిగాను వివాహయోగ్య వయస్సుగల స్త్రీలకంటె ఏండ్లవరకున్న పురుషుల ౧౫ లక్షల [illegible] తగ్గించెను అందువలన పెండ్లిండ్లుచేసికొనువారి సంఖ్యయుపెరుగు మరియొక్కటమైనది అక్టోబరు ౩౦ వ తేది నాడు రోము పట్టణములో సెయింటుపాల్సు రాష్ట్రికులో సైనవేమి మొత్తము రెండువేలయెనిమిదివందల బాలికలు ఒకటేసారి పెండ్లిచేసికొన్నట్లు ప్రదర్శనమునిచ్చియుండినట్లు రోమునుండి తెలియవచ్చినది కొందరు బాలికలకు ౧౮ యేండ్లవయస్సుకంటె ఎక్కువలేదట ఆనేకులవరకు ౧౬ యేండ్లవయస్సు మాత్రమే గలవారట ౧౯౩౩ జనవరి జులై నెల ఆమధ్య కాలములో మొత్తము ౧౮౬౯౯౮ పెండ్లిండ్లు జరిగెను అఖండ లెక్కల ప్రకారము ఇప్పటి ఇటలీజనసంఖ్య ౪౨౨౧౭౦౦౦౦ ఇందులో ౨౦౦౦౦ కుటుంబములలో కుటుంబమొకటింటికి ౧౦ మంది బిడ్డలుకలరు జన్మనిరోధము ఇటలీలో నిషిద్ధము

వైర్లెస్‌తో ప్రాణముల కాపాడుట


లీగ్ ఆఫ్‌నేషన్సు (నానాజాతిసమితి)యొక్క హెల్తు బ్యూరో [ఆరోగ్యాలయము] ప్రతివారము వేలకొలదిమంది ప్రాణములను వైర్లెస్‌తో కాపాడుచున్నది స్టీమర్లు ఓడలు ఏఏరేవులలో నిలువవలసియుండునో అక్కడక్కడి ప్రాంతములలో ప్లేగుగాని ఇతర విధమైన అంటురోగములుగాని ప్రబలియున్నచో ఆయా విషయములన్నియు తత్క్షణమే పైచెప్పిన హెల్తుబ్యూరోకు తెలియజేయబడును అక్కడినుండి అన్ని ఓడరేవులకును తెలుపబడును

ఇండియాకు బంగారు దిగుమతి

ఇంగ్లాండు బంగారు ప్రమాణము మానుకొనినప్పటినుండి ఇండియానుండి విశేషముగా బంగారము ఎగుమతి చేయబడుచుండెనేకాని దిగుమతి చేయబడలేదు అట్టిది ఇప్పుడు చిత్రమైనమార్పు ఒకటికలిగినది ఇంగ్లాండులో భారతీయ వర్తకులకొరకు రూ ౧౩౦౦౦౦ విలువగల బంగారముకొని ఇండియాకు దిగుమతిచేయుటకై నవంబరు ౨౮ వ నాడు స్టీమరు [illegible]

జర్మనీలో భోజనపదార్థముల ధరలుహెచ్చుట

జర్మనీలో హిట్లరుగారు రాజ్యపాలన చేయుటకు మొదలుపెట్టినది మొదలు భోజనపదార్థముల ధరలు హెచ్చుచుండెను పూర్వముకంటె ప్రియమైనవి ఇట్లు ధరలుహెచ్చుట ధరలమారిలో మార్పులేకుండినను వ్యవసాయదారులకు సహాయముచేయుటవలన కలిగినది



భారత సంస్థానములు

శివాజివిగ్రహస్థాపనకై ప్రజలవిన్నపము

బొంబాయిలో ఒక శిల్పితయారుచేసిన శివాజివిగ్రహము న్యాయమంగిర రైల్వేస్టేషనులోగాని జూబిలిబాగ్ అ ప్రాంతలోగాని స్థాపించవలసినదని బరోడాప్రజలును బరోడా పురపాలకసంఘమున్ను దివానగు సర్ వి టి కృష్ణమాచారిగారిని ప్రార్థించినారు

బాలసన్యాస నిషేధము

బరోడా సంస్థానమువారు మైనర్లను జైనసన్యాసులను గా చేర్చుకొన రాదని నిషేధించు శాసనము చేయుటచే జైను లుద్రేకపడినారు

భావనగరు సంస్థానవాణిజ్యము

భావనగరు సంస్థాన వాణిజ్యవారిక విజ్ఞాపన ప్రకారము భావనగరు రేవులో దిగుమతులు నూటికి ౧౬ వంతున హెచ్చెను పూర్వ సంవత్సరములో రూ ౨౯౧౯౧౬౪౭లు విలువ విశేషసంవత్సరములో రూ ౪౦౩౨౭౦౧౩ లు విలువకు హెచ్చెను ఇందులో ప్రత్తి దిగుమతి పూర్వసంవత్సరములో కంటె రూ ౧౪౩ లక్షలున్ను లోహముల దిగుమతి ౧౩ లక్షలున్ను కొయ్యసామాను ౪ లక్షలున్ను వివిధములు ౧౭ లక్షలున్ను హెచ్చెను చక్కెరదిగుమతి ౨ లక్షలున్ను ప్రత్తి నూలు ౬ లక్షలున్ను తగ్గెను ఎగుమతులు రూ ౧౪౪౬౧౩ ౬౫౪ లవిలువనుండి రూ ౧౭౨౪౨౫౧౩ లవిలువవరకు అనగా నూటికి ౨౪ వంతున హెచ్చెను ఇందులో ముఖ్యముగా ప్రత్తి రూ ౨౭ లక్షలు హెచ్చియున్నది

జమ్నగరు ప్రజామహాసభ ద్వితీయసమావేశము

జమ్నగరు సంస్థాన ప్రజామహాసభ యొక్క ద్వితీయ సమావేశము పోయిన శుక్రవారమునాడు సాయంకాలము జమ్నదాస్ మెహతాగారి అధ్యక్షత క్రింద జరిగెను చాల మంది సంస్థాన ప్రజలు హాజరైరి అధ్యక్షులవారు తమ యుపన్యాసములో జాం దిగ్విజయ సింహాజీ గారు సింహాసన మెక్కిన దినము మొదలు జరిగిన పాలన ప్రజాభ్యుదయమునకు ఉత్సాహకరముగ ఉన్నను సంస్కరణలు జరుగ వలసియున్నవని సూచించిరి ప్రజలకు శాసనము లనుఅన్వేషించు చేయలేకయే చేయుటకు అధికారము ఉండవలెనని ఎన్నుకొనబడిన సభ్యులు మాత్రమేకల్గి ప్రజలకు బాధ్యతవహించిన శాసనసభ యుండవలెనని సమ్మతించినట్లు కోరవలెనని అని మెహతాగారు కోరిరి గవర్నమెంటుకు గల భావము తెలుపుచునే ఆవలకు తెల్పుటయో లేక దానిని ఎట్టిరములకు గలకారణములు గల జమ్నగరు ప్రజలకు మెటీ తిరకు దానిని పేర్పరచుటయో చాలముఖ్యమని మెహతాగారు కోరిరి

కరీంబాయ్ మిల్లులు

సర్ అక్బర్ హైదరిగారు ఏమిగాని చెప్పకుండుట

ఇందూరు—మాల్వామిల్లు కంపెనీకి అప్పు ఇచ్చినవారు కరీంబాయ్ కంపెనీలవారిని బల వంతముగా పాలించుకొనుటకు ఉత్తరవీయవలసినదని బొంబాయి హైకోర్టువారిని కోరిరి కోర్టువారు ఆ బాకీదారులందరు సదరుకోర్టు యొక్క ప్రోథానోటరీ అధ్యక్షత సభ జరిపి తెమతమ అభి ప్రాయములను తెలుపవలసినదనియు ఆ అధికారి జరిగినదానిని కోర్టువారికి తెల్పవలెననియు ఉత్తర్వు చేసిరి డిసంబరు ౮ వ తేది బాకీదార్ల పిటీషను మరల విచారింపబడును

నవంబరు ౨౦ నాడు బొంబాయిలో బాకీదార్లసభ జరిగెను అందులో ప్రస్తుతము కరీం బాయి కంపెనీల లిక్విడేటర్లు తయారుచేసిన లెక్కల వివరము స్పష్టము చేయబడెను పుస్తకముల ప్రకారము కంపెనీలకు రావలసినది రూ ౮౭౮౧౬౩౦ ౧౧ ౨ లు ఉన్నను అందులో రూ ౭౮౦౯౭ ౧౭ లు మాత్రమే వసూలుకు సాధ్యము మరి దీనిని కమించిన అప్పులు రూ ౧౩౯౬౭౦౦౦ ౨ లు గలవు అందుకు ఇదంతయుచూచి విచారించి బాకీదార్లు లిక్విడేటర్లతోకూడా కలిసి లెక్కలను తనిఖీచేయుచు అభిప్రాయభేదమున్నచోట కోర్టుద్వారా న్యాయము పొందుటకు ఒక కమిటీని నియమించిరి

ఇందూరు మాల్వామిల్లుల వాటాదార్లతో నొకరగు రాంకుమారు శ్రీనివాసగారు బొంబాయి ప్రధాన రాజధాని మేజస్ట్రేటు కోర్టులో కరీంబాయి కంపెనీలవారిపై దెచ్చిన నేరసందర్భమున మేజస్ట్రేటుగారు ఫిర్యాదికి కరీంబాయ్ కంపెనీలవారు కావలసిన లెక్కపుస్తకముల నన్నిటిని సరిగా చూపవలసినదిగ ఆజ్ఞయిచ్చిరి

సర్ అక్బర్ హైదరిగారు నవంబరు ౨౨ నాడు బొంబాయి చేరినవెంటనే రోజంతయు కరీంబాయ్ మిల్లుల విషయక చర్చలలో మునిగించిరి పత్రికా విలేఖరులు వారిని దర్శింపగా తమకు వచ్చిన నివేదికల నన్నింటిని ఇంకను చదువవలసియున్నందువల్ల ఇంకను నిర్ణయము తెలుపజాలమనిరి

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు ,,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గు మొత్తపుప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకునుప్రవేశపెట్టినాము. అందుం డే డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుము.

[illegible], హైదరాబాదు (దక్కన).   జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

టెలిగ్రాములు:— (Singhvee)   టెలిఫోను ౫౦౨౮

G. Raghunathmull Banker

జి. రఘునాథ్మల్, బ్యాంకర్

హైదరాబాదు— దక్కన్

మెసర్సు థామస్ కుక్ అండ్ సన్సు బ్యాంకర్సు, లిమిటెడ్,

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపును

అన్నివిధములైన వడ్డీవ్యాపారమును మారకపు, వ్యాపారమును చేయును

స్వతంత్రము పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1 జీవితము లేక మంచికమీషను	4 శాశ్వతోద్యోగము
2 పారంపర వేతనము	5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
3 ప్రావిడెంటు ఫండు లాభములు	6 మీ జయమునకు కావలసిన వసతులు

మీ విజయము స్థిరము

పాలసీదారులకు:— మా పట్టాలు రదుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు
స్వల్పసొమ్మునె హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలసీలు హాలీనాణెములో నివ్వబడును.

వివరములకు,

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ· & జీ· అషూరెన్సుకంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి హనుమకొండ·

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును
నరములకు శక్తినిచ్చును
జ్ఞాపకశక్తిక మరుపునను ఎచ్చును
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును
బలమును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మాకు తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు.

ఆతంకనిగ్రహఫార్మసీ,
26 బ్రాడ్వే మద్రాసు.

విత్తనములు

వర్ష, చలికాలముల తోటకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయ విషయమై సలహా ఉచితముగా యివ్వబడును

ఎం ఆర్ సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ సర్కారాలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యిన్‌స్టిట్యూట్
౧౫, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాద్.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును, స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లను, ప్రింటింగుఇంకులుమావద్దయెల్లప్పుడు స్టాకులో నుండును. వ్యాపారస్థులను మాపుస్తకములపై వారికి స్థలముచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరులు జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను

ది సెక్కూలర్ ఇన్డస్ట్రియల్ ఆఫీసు
(మదరాసు పెన్సిళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ హైదరాబాదు

హాలీ కల్దారు మారకము జంత్రి

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦ రూపాయల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది వ్యాపారస్థులకు చాల అవసరమైనది

వెల ౨ అణాలు మాత్రమే

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి మీ వ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకై :— మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

క్రొత్త ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగునట్లు మంచి షరతులు చేర్చి, అందముగు కాగితముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము.

ప్రామిసరీనోట్లు

బలిష్ఠముగు కాగితమున ముద్రింపబడినవి, ౧౦౦ కి రు ౨ లు. టపా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తు ఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల

త్రూపుబజారు, హైదరాబాదు

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.